తెలంగాణ ప్రజావారధి

ప్రతి అడుగు నిజం వైపు

www.telanganaprajavaradhi.com

తెలుగు దినపత్రిక



హైదరాబాద్ శనివారం 07 - 11 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 3



వెంకన్న కుటుంబాన్ని ఆదుకుంటాం

భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి

ప్రజావారధి/శాలిగౌరారం

శాలిగౌరారం మండలం మనిమద్దె కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుని తండ్రి బొడ్డుపల్లి వెంకన్న అకాల మరణవార్త తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చామల అనిల్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింత ధనుంజయ్, మాజీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు గంట్ల వేణు గోపాల్ రెడ్డి, షేక్ ఇంతియాజ్, వేముల గోపి, లోడంగి మహేష్, భూపతి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లింగాల కళమ్మశ్రీను, సర్పంచ్ కత్తుల యాదమ్మఆంజనేయులు, ఉపసర్పంచ్ మాదు రాములు, శివరాత్రి వెంకన్న, వేముల రమేష్, మణి, స్వామి, కత్తుల లక్ష్మి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ బిడ్డకు ఐపీఎస్ కిరీటం

డీసీపీ రాములునాయక్‌ను సన్మానించిన సునీల్‌మాదిగ

ప్రజావారధి/శాలిగౌరారం

మల్కాజిగిరి కమిషనరేట్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్న బి.రాములు నాయక్‌కు ఐపీఎస్ హోదా కల్పిస్తూ భారత ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం అడ్లూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బోడ సునీల్ మాదిగ శుక్రవారం



మల్కాజిగిరి కమిషనరేట్‌లో ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి పట్ల నిబద్ధత కలిగిన అధికారిగా, అంబేద్కర్ దృక్పథాన్ని, అణగారిన, అట్టడుగు వర్గాల మూలాలను మరువని వ్యక్తిగా రాములు నాయక్ గారు గుర్తింపు పొందారన్నారు. విద్యార్థి తరం మారాలి, చరిత్రను తెలుసుకుని ఉన్నతంగా ఎదగాలనే ఆకాంక్ష కలిగిన అధికారిగా ఆయనకు పేరుందని, పోలీసింగ్ పరంగానే కాకుండా ప్రజా సమస్యల పరిష్కారంలో కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు తనదైన శైలిలో సేవలందించారని తెలిపారు. గతంలో వర్షాల కారణంగా రహదారి మొత్తం వరదతో నిండిపోతే ప్రత్యక్షంగా అక్కడికి వెళ్లి, రైతులకు ఇబ్బంది ఉన్నప్పుడు వడ్ల కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి ప్రజల కోసం ఫీల్డ్ మీద ప్రత్యక్షంగా పనిచేశారన్నారు. ఆయన సేవలను గుర్తించి ఐపీఎస్ హోదా ప్రకటించడాన్ని సంతోషిస్తూ ఎమ్మార్పీఎస్ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక

క్రైస్తవ యువతులపై దాడి పట్ల పాస్టర్స్ ఫెలోషిప్ నిరసన

ప్రజావారధి/శాలిగౌరారం

రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని ఆల్మాస్‌గూడ మారుతీ నగర్ వద్ద ఇద్దరు క్రైస్తవ యువతులపై జరిగిన దాడి ఘటనను శాలిగౌరారం మండల పాస్టర్స్ ఫెలోషిప్ తీవ్రంగా ఖండించింది. శాలిగౌరారంలో శుక్రవారం ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిందితులైన లక్ష్మీనారాయణ, శశివర్ధన్ లతో పాటు దాడిలో పాల్గొన్న వారందరినీ చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళలపై మతం పేరిట జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని, రాష్ట్రంలో ఎక్కడా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. భారత రాజ్యాంగం



కల్పించిన మత స్వేచ్ఛ, మహిళల గౌరవం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వాలను కాపాడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పాస్టర్ బి.ఇశ్రాయేలు, గౌరవ అధ్యక్షుడు పాస్టర్ ఇ.బాలరాజు, ఉపాధ్యక్షుడు గాజుల రమేష్ , ప్రధాన కార్యదర్శి కె.లాజర్, సహాయ కార్యదర్శి మొలుగూరి అంబేద్కర్, కోశాధికారి పి.ఎలీషా, గౌరవ సలహాదారులు జి.ఆశీర్వాదం, సిహెచ్. డేవిడ్, తాందారు సీమోను, కార్యవర్గ సభ్యులు పాస్టర్ వి.హనోకు, జి.శ్యామ్సన్, పి.సాల్మన్ రాజు, ఏసుపాదం, ఎం.శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిలుపు వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక

శనివారం

జనరల్ న్యూస్

11 - 07 - 2026

అఖిల భారత కిసాన్ మహాసభలను విజయవంతం చేయాలి



- రైతు నల్లచట్టాల అమలును తిప్పికొట్టాలి
- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

ప్రజావారధి/మోత్కూరు నల్లగొండలో ఈనెల 15 నుంచి 18 వరకు జరగనున్న అఖిల భారత కిసాన్ సభ (ఎఐకేఎస్) 36 జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక చెరువు కట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమాలను చాటిచెప్పే లక్ష్యంతో అఖిలభారత కిసాన్ 36వ మహాసభలను నల్లగొండ పట్టణంలో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధపోరాటానికి 80 ఏండ్లు పూర్తి అవుతున్న నేపథ్యంలో వీరతెలంగాణా పోరాటానికి కేంద్రమైన నల్లగొండలో మహాసభలు నిర్వహించడం గర్వకారణమన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 12 ఏండ్లుగా అమలు చేస్తున్న విధానాలతో రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్ళిందని, రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు, వలసకార్మికులు పెద్దఎత్తున ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా,న్యూజిలాండ్ లాంటి దేశాలతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలతో దిగుమతి సుంకాలు లేకుండా పత్తి, మొక్కజొన్న, సోయాబిన్ ధాన్యాలు, విదేశీ పాల ఉత్పత్తులు దేశంలోకి వస్తే భారత రైతులు తీవ్రనష్టాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. 2022లో కేంద్రప్రభుత్వం తీసుకోచ్చిన మూడు నల్లచట్టాలను వెనక్కితీసుకునేలా దేశవ్యాప్తంగా సాగిన చారిత్రత్మిక రైతు ఉద్యమంలో 736 మంది రైతులు ప్రాణాలు త్యాగం చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు అవే చట్టాలను పరోక్షంగా అమలు చేసెందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. జాతీయ మహాసభల్లో భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొవడం కోసం జరుగుతున్న ఈ మహాసభల్లో రైతులు, కూలీలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, కూరపాటి రాములు, కందుకూరి నర్సింహ, మెతుకు అంజయ్య, చేతరాశి నర్సయ్య, కురిమేటి యాదయ్య తదితరులు